
# గోవిందరావు తన షాపును కరోనా బారి నుండి ఎలా రక్షించుకుంటాడు?

సంస్థ పేరు: COVID-19 : భారతీయ వైజ్ఞానికుల ప్రతిస్పందన

IndiSciCovid

https://indscicov.in/



గోవిందరావు సంతోషంగా ఉన్నాడు, తన షాప్ మళ్ళీ తెరవబడినందుకు. అతను ఒక కిరాణా షాప్ నడుపుతున్నాడు, 10 రోజులుగా అది మూసివేయబడింది. (అది 10 రోజులు కాకుండా కొన్ని సంవత్సరాలు గడిచినట్లు అనిపించింది అతనికి!) లాక్డౌన్ ప్రారంభమైనప్పుడు, కిరాణా సామాగ్రి అవసరమని, అతను షాపును తెరిచి ఉంచాలని అతనికి చెప్పారు. కానీ, అతను మొదటి రోజు ప్రయాణించెడపుడు, ఒక పోలీసుకి ఈ విషయాలన్ని వివరించడానికి చాలా ఇబ్బంది పడి, షాపుకి వెళ్లే ప్రయత్నాన్నే మానుకున్నాడు.తన షాపుకి చేరుకోవడం అంత సులభమేమి కాదు, అందుకు గోవిందరావు తన స్కూటర్‌లో ప్రయాణించాలి, కాని లాక్డౌన్లో పోలీసులు ద్విచక్ర వాహనాల వారిని వెదికి మరీ పట్టుకుంటున్నారాయే!

అతను ఇబ్రహీం మరియు చాకోతో మాట్లాడినప్పుడు వారు కూడా తమ షాపులను తెరవలేదు అని తెలిసింది. షాపుకు సరిపడా సామాగ్రిని చేకూర్చడంలో కూడా ఇబ్బంది పడుతున్నట్లు తెలిసింది. వీరందరికీ చాలా చిన్న షాపులు ఉన్నాయి, అవి కేవలం 12 అడుగుల పొడవు మరియు 10 అడుగుల వెడల్పు కలిగివుంటాయి. ఇరుకైన మార్గంతో, ఒక వ్యక్తి షాపులోకి 3 లేదా 4 అడుగుల లోపలకి మాత్రమే రావచ్చు. అలాంటి 4 షాపులతో కూడిన భవనంలో ఉంది గోవిందరావు కిరాణ కొట్టు. మిగతా మూడింటిలో ఒకటి చెప్పుల షాపు , మరొకటి రెడీమేడ్ వస్త్రాలు, ఇంకొకటి ఒక "ఫాన్సీ" స్టోర్. పై అంతస్తులో ఉన్న ఇంటర్నెట్ షాపు తో పాటు ఫోటో స్టూడియో మరియు రియల్ ఎస్టేట్ బ్రోకర్ షాపులు కూడా మూతపడ్డమేకాదు, లాక్డౌన్ సాగుతున్న నెల వ్యాపారం లేకపోవడం వల్ల తిరిగి కోలుకొనేలా లేవు.




సాధారణ సమయాల్లో, గోవిందరావు ఉదయం  నుంచి సాయంత్రం దాకా  షాపులోనే ఉంటాడు.

అతని కొడుకు రాజు, తండ్రి మధ్యాహ్నం ఇంటికెళ్లి భోంచేసి కాస్త విశ్రాంతి తీసుకునే సమయంలో, తండ్రి స్థానంలో షాపును చూసుకుంటాడు. చుట్టుపక్కల ఉన్న కొంతమంది ధనవంతులు ఫోను ద్వారా సామాన్లను విక్రయిస్తే, వాటిని ఆ కస్టమర్ల ఇంటికి చేర్చే విషయంలో కూడా తండ్రికి సహాయ పడుతూ ఉంటాడు.

లాక్డౌన్ విధించిన కొన్ని రోజుల తర్వాత పరిస్థితులు కాస్త సద్దుమణిగాయి,గోవిందరావుకుతన షాపును మళ్లీ తెరిచే అవకాశం వచ్చింది. గోవిందరావు  షాపును  తెరవడానికి తగిన అనుమతులు కోసం పోలీస్ స్టేషన్ కి వెళ్ళాడు. అక్కడ అనుమతితో పాటు ప్రభుత్వం జారీ చేసిన కొన్ని నిబంధనలతో (లాక్డౌన్లో చేయదగినవి, చేయకూడనివి) కూడుకుని ఉన్న ఒక పత్రికను కూడా పోలీసులు అతనికి ఇచ్చారు.

గోవిందరావు  షాపు చిన్నది కాబట్టి, అతనికి మరియు అతని కొడుకు రాజు తప్ప వేరే వారికి లోపలికి వచ్చే ఆస్కారం లేదు ఇదీ ఒకందుకు మంచి విషయమే,  కస్టమర్లు లోపలి రాలేరన్నమాట!



కస్టమర్లు సామజిక దూరం పాటించేందుకు, షాపుకి బయట ప్రతి మూడు అడుగులకు , సుద్దతో గుండ్రటి వృత్తాలని గీసాడు గోవిందరావు, వాళ్లు నిలబడటానికి. కానీ, కస్టమర్లు ఈ నిభంధనాన్ని ఖచ్చితంగా పాటిస్తారోలేదో అని అనుమానమొచ్చి, అదనంగా చేతితో రాసిన, చిన్నప్పటి తొక్కుడు-బిళ్ల అటను గుర్తుచేస్తూ, నియమసూచికను కూడా తయారుచేసాడు. వాడుకతో గీసిన గుండ్రటి వృత్తాలు చెరిగిపోతే, తన కొడుకు రాజుకి చెప్పి తిరిగి వేయించాలని నిర్ణయించుకున్నాడు.

గోవిందరావుకు డెలివరీ తీసుకునే సమయంలో కూడా సామజిక దూరం పాటించడం చాలా తేలిక అయినా విషయంలా అనిపించింది. ఈ లాక్డౌన్ సమయంలో ఎలాగూ చాలా తక్కువ డెలివరీ లు ఉండటం వల్ల అది పెద్ద సమస్య కాదు. సాధారణంగా షాపు తాలూకా అమ్మే వస్తువులు కొనడానికి గోవిందరావు తానే టోకుబేరము మార్కెట్ కి వెళ్లేవాడు కానీ ఇప్పుడు అది బహుశా జరగకపోవచ్చు. అక్కడ రవాణా బస్సులు లేవు, అతని స్కూటర్ ని పోలీసులు ఆపేయవచ్చుకూడా!

గోవిందరావు ముఖానికి కవర్ ఇంకా నోటికి గుడ్డ మాస్క్ ను తప్పనిసరిగా ఉపయోగిస్తునే ఉన్నాడు. కానీ చేతికి గ్లౌజులు, తలకి క్యాప్ ఇంకా పూర్తి శరీరాన్ని కాపాడే దుస్తులు వేసుకుని మన రాష్ట్రంలో, ఈ వేడిలో పని చేయడం అస్సలు సులభం కాదు. అవన్నీ కొనడం కూడా కష్టమే, ఎలాంటి షాపులలో అలాంటివి అమ్ముతారు? అసలు అన్ని షాపులు మూసేసారు కదా?

గోవిందరావు తన కస్టమర్లతో తప్పకుండగా మాస్క్ ని వినియోగించని చెప్పగలడు కానీ, బలవంతాన వాళ్ళచేత చేయించ లేడు కదా... మరి పోలీస్ వచ్చి ఆలా చేయిస్తారా?



సబ్బు నీటితో వైరస్ చనిపోతుందని సమాచారపత్రిక చదివి తెలుసుకున్న గోవిందరావు, తన షాపు బయట బకెట్లు నిండా సబ్బు నీళ్లు ఉంచాలని నిర్ణయించుకున్నాడు. ముందు జాగ్రత్త గా గోవిందరావు తానే ప్రతి గంటకి షాపులో ఉన్నా బల్లలను, కుర్చీలను సబ్బు నీటితో కడిగాలి అని నిర్ణయించుకున్నాడు . అంతేకాదు, జలుబు/దగ్గు తో ఎవరైనా తన షాపుకి వస్తే, వాళ్లు ఏ వస్తువు దగ్గరికి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటాడు. వారిని బయటే నుంచో పెట్టి అక్కడికె సరుకులు సరఫరా చేయాలనుకున్నాడు. తన కుమారుడు రాజు కి కూడా షాపులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరంగా చెప్పాడు.

ఇప్పుడు కనీసం చుట్టుపక్కలే ఉన్న కస్టమర్లు ఇంటి వద్దకే డెలివరీ చేయవచ్చు. ఈ లాక్డౌన్ సమయంలో తన కొడుకు రాజుని దూరప్రదేశాలకు సైకిల్ మీద పంపించడం గోవిందరావుకు ఏమాత్రం ఇష్టం లేదు. రాజు ఎలా అయినా మాస్క్ వేసుకునే వెళ్తాడు, ఇంటి లోపలికి వెళ్ళకుండా, వస్తువుల సంచిని బయట వదిలి, కస్టమర్ వచ్చేదాకా చూసి, డబ్బులను ఒక చిన్న బుట్టలో నేరుగా వేయమంటాడు. గోవిందరావు రాజుకి ప్రతిసారి తాను తీసుకోవాల్సిన జాగ్రత్తలను పదే పదే గుర్తు చేస్తూనే ఉన్నాడు, ఎందుకంటే ఒకవేళ రాజు కి కానీ జ్వరం రొంప ఇలాంటివి వస్తే తన షాపును మూసివేయవలసి వస్తుంది. రాజు చిన్నవాడు కాబట్టి అవన్నీ విని ఉత్సాహంగా ఉన్నాడు కానీ ఒక తండ్రిగా గోవిందరావుకు మాత్రం ఇవన్నీ తలుచుకుంటూ ఉంటె చాల కలతగా ఉంది.



గోవిందరావుకు ఒక్క విషయం గురించి బాగా ఆందోళనగా ఉంది. అది వాళ్ళ షాపులన్నీ ఉన్న స్థలం లో ఒకేఒక్క మరుగుదొడ్డి ఉంది. అది కూడా చిన్నగా, బాగా మురికిగా ఉంది. గత పది రోజులుగా ఎవ్వరు లేనందుకు, నీళ్లు ఇంకా విద్యుత్ సరఫరా ఆగిపోయింది. తన ఒక్క షాపు తెరిచిఉంది కాబట్టి, వాళ్ళ యజమానితో పోట్లాడి, నీళ్లు ఇంకా విద్యుత్ ను తిరిగి వచ్చేలా చేసుకున్నాడు గోవిందరావు. నీళ్లు వస్తున్నాయి కానీ, ప్రస్తుతం ఇంకా బురదగానే ఉన్నాయి.

ఈ విధంగా గోవిందరావు తన వినియోగదారులకు ఆవశ్యక సామానులు సరఫరా చేసుందుకు అన్ని జాగ్రత్తలూ తీసుకున్నాడు.  తన షాపును నియమము తప్పకుండ శుభ్రపరచుకోగలగడానికి ఒక్క మంచినీళ్ల సరఫరా ఉంటె చాలు.

ఈ కథలు విలక్షణమైన దృశ్యాలను చిత్రీకరించడానికి మరియు మేము అందించే సమాచారాన్ని సందర్భోచితంగా చేయడానికి ఉద్దేశించబడినవి. దీని ద్వారా, ఇక్కడి విషయాన్ని సులభంగా నివేదించడం జరిగింది. శాస్త్రీయ ఖచ్చితత్వం కొరకు, దయచేసి వెబ్‌సైట్ లోని సంబంధిత ప్రతులను చూడగలరు.

